ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం, జూన్ 18, 2026


# ట్యాంక్ బండ్‌పై యోగా ముచ్చట..

### చీఫ్ గెస్ట్‌గా రాబోతున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్!

**ఇయ్యాల్టి న్యూస్, కాచిగూడ, జూన్ 18:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న తారీఖున ట్యాంక్ బండ్‌పై ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహం దగ్గర విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక పెద్ద యోగాసనాల శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ యోగా ప్రోగ్రామ్‌కు చీఫ్ గెస్ట్ గా రావాల్సిందిగా జీహెచ్‌సీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను ఫౌండేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అడ్లూరి రవీంద్ర చారి మాట్లాడుతూ.. మన ఆరోగ్యం కోసం, మంచి జీవన విధానం కోసం యోగా ఎంతో అవసరమని చెప్పారు.

"ట్యాంక్ బండ్ వద్ద ఈ యోగా శిబిరానికి మన విశ్వకర్మ నాయకులు, బంధుమిత్రులు, సమాజంలోని జనం అందరూ పొద్దుగాలనే ఉండాలంటే పెద్ద ఎత్తున తరలిరావాలని, అందరూ కలిసి ఈ ధూంధాంగా విజయవంతం చేయాలని కోరుకున్నడు






రేవంత్ సర్కారుకు గట్టి షాక్.. రాయదుర్గం భూములపై హైకోర్టు బ్రేక్!
2



భార్య మోసం రుజువు చేసిన భర్తకు కోర్టు అండ.. రూ.15 లక్షల పరిహారం!
2



అమెరికా-ఇరాన్ దోస్తీ ముచ్చట.. పంచాయితీ తెంచేందుకు స్విట్జర్లాండ్‌ల మొదటి మీటింగ్!
2



ఆడవేషమేసి పదుల సంఖ్యలో మగమహారాజులకు వలపు వల...ఇదీ కిలాడీ గాడి యవ్వారం
3

# పింఛన్ దారులకు అలర్ట్..

- లైవ్ అథెంటికేషన్ చేసుకోకుంటే ..వచ్చే నెల సంది పైసల్ కట్!
- అంబర్‌పేట మండంలో మొత్తం 19 వేలకు పైగా పింఛన్లు
- ఇప్పటి వరకు లైవ్ అథెంటికేషన్ చేసుకున్న వారు పదకొండు వేలే.
- ఇంకా మూడంటే మూడు రోజులే టైం..ఈ నెల 22 దాటితే కష్టమే!
- మంచాన పడ్డోళ్లకు ఇంట్లోనే వెరిఫికేషన్..
- టైం లేదు త్వరపడాలి అంటూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపు




అంబర్‌పేట మండల ఆఫీస్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 18:** చేయూత పింఛన్‌లు తీసుకుంటున్న లబ్ధిదారులకు సర్కార్ అర్జంట్ అలర్ట్ జారీ చేసింది. వచ్చే నెల సంది కూడా మీ అకౌంట్లలో పింఛన్ పైసలు పడాలంటే.. 'లైవ్ అథెంటికేషన్' (బయోమెట్రిక్ వెరిఫికేషన్) తీసుకోవడం పక్కా ముఖ్యం. ఈ ముచ్చట మర్చిపోతే మాత్రం వచ్చే నెల నుంచి పింఛన్ ఆగిపోతదని అధికారులు సాఫ్ గా చెబుతున్నారు.

### టైం లేదు బిడ్డో.. ఉన్నది మూడు రోజులే!

ఈ వెరిఫికేషన్ పూర్తి చేయడానికి సర్కార్ పెట్టిన లాస్ట్ డేట్ ఈ నెల 22 (సోమవారం) వరకు. మధ్యలో ఆదివారం సెలవు దినం కావడంతో.. లబ్ధిదారులకు కేవలం శుక్ర, శని, సోమవారం అంటే మూడంటే మూడు రోజులు మాత్రమే టైం ఉంది.

### అంబర్‌పేట మండలంలో లెక్క ఇది..

అంబర్‌పేట మండలంలో మొత్తం 19 వేలకు పైగా పింఛన్‌దారులు ఉన్నారు. కానీ, ఇప్పటి వరకు కేవలం 11 వేల మంది మాత్రమే లైవ్ అథెంటికేషన్ తీసుకున్నారు. ఇంకా దాదాపు 8 వేల మందికి పైగా వెరిఫికేషన్ చేసుకోలేదు. టైం తక్కువ కాబట్టి, లబ్ధిదారులంతా వెంటనే అలర్ట్ కావాలి.

### తహసీల్దార్ ఆఫీసుకు నడవండి..

అంబర్‌పేట మండల పరిధిలోని వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ల లబ్ధిదారులంతా తమ ఆధార్ కార్డు పట్టుకొని వెంటనే సంబంధిత మండల ఆఫీస్ పోయి లైవ్ అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం పింఛన్లు తాత్కాలికంగా హోల్డ్‌లో పడే ప్రమాదం ఉందని చెబుతన్నారు.

### మంచాన పడ్డోళ్లకు ఇంటికే వచ్చి వెరిఫికేషన్!

అయిపోయిన వయసు, నడవలేని స్థితిలో ఉండి, మంచానికే పరిమితమైన పింఛన్ దారుల కోసం ఒక మంచి సదుపాయం ఉంది. అలాంటి వాళ్లు మండల ఆఫీస్ దాకా నడిచి రావాల్సిన అవసరం లేదు. అంబర్‌పేట డివిజన్ కు సంబంధించి పటేల్ నగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త సంతోష్ చారి స్వయంగా మీ ఇంటికి వచ్చి లైవ్ అథెంటికేషన్ పూర్తి చేస్తాడు. నడవలేని స్థితిలో ఉన్నవాళ్లు ఎవరైనా ఉంటే ఆయన ఫోన్ నంబర్ 63021 98082కి ఫోన్ చేసి సంప్రదించవచ్చు.



లేవలేని స్థిలో ఉన్న లబ్ధిదారులకు లైవ్ అథెంటికేషన్ చేస్తోన్న సంతోష్ చారి

### అర్హులందరికీ అందాలనే నా తపన

ఈ రోజుల్లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.. "సర్కార్ ఇస్తున్న సామాజిక భద్రత పింఛన్‌లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి బ్రేక్ లేకుండా అందాలన్నదే మా తపన అని అన్నడు. అందుకోసమే ఈ లైవ్ అథెంటికేషన్ ప్రక్రియ చాలా ముఖ్యం. ఈ లాస్ట్ ఛాన్స్‌ను వాడుకోవాలని ఎమ్మెల్యే కోరిండు.

**- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు**





అంబర్‌పేటలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తోన్న ఎమ్మెల్యే కాలేరు

## అంబర్‌పేటల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ముచ్చట..

### 298 మందికి చెక్కులిచ్చిన ఎమ్మెల్యే కాలేరు, వీహెచ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 18:** అంబర్‌పేట అలీకాఫ్ చౌరస్తాల ఉన్న ఎస్ఆర్జీ ఫంక్షన్ హాల్‌ల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ముచ్చటగా సాగింది. అంబర్ పేట మండలానికి చెందిన 298 మంది లబ్ధిదారులకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు (వీహెచ్) చేతుల మీదుగా ఈ చెక్కులు ఇచ్చారు. ఇందులో షాదీ ముబారక్ కింద 200 మందికి, కల్యాణ లక్ష్మి కింద 98 మందికి లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, బి. పద్మా వెంకటరెడ్డి, ఎమ్మార్వో అన్వర్ హుస్సేన్‌లు ఉండగా.. ఎమ్మెల్యే మాట్లాడుతూ.."పేదింటి ఆడబిడ్డ పెండ్లి తల్లీదండ్రులకు భారం కావద్దనే మంచి ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తెచ్చిన్రు. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా ఈ స్కీములను గట్టెక్కించడం చాలా సంతోషం." అన్నడు. ఈ సంబురంలో పార్టీలకతీతంగా నాయకులు సందడి చేశారు. బీఆర్ఎస్ నుంచి మల్లికార్జున్ యాదవ్, సురేష్ గౌడ్, ఆర్కే బాబు.. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి శంభుల ఉషశ్రీ, శంభుల శ్రీకాంత్ గౌడ్, గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబుతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## పొద్దుగాలనే రోడ్లపైకి ఎమ్మెల్యే కాలేరు..

### గల్లీగల్లీ తిరుగుతూ లొల్లి తీర్చాలి అని అధికారులకు ఆర్డర్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 18:** అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పొద్దుగాల ఆరు గంటలకే నిద్రలేచి నియోజకవర్గంలో పలు ఏరియాల్లో సుడిగాలి పర్యటన చేశారు. గల్లీగల్లీ తిరుగుతూ జనం పడుతున్న ఇబ్బందులను, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడికక్కడ క్షేత్రస్థాయిలో లొల్లి ఏందో చూసినంక.. వెంటనే అన్ని శాఖల అధికారులతో ఒక అర్జెంట్ సమీక్ష మీటింగ్ పెట్టారు. ఈ మీటింగ్‌లో హైడ్రా, శానిటేషన్, మున్సిపల్, వాటర్ బోర్డు, కరెంట్ డిపార్ట్‌మెంట్, నేషనల్ హైవేస్ ఆఫీసర్‌లతో కలిసి పెండింగ్‌లో ఉన్న పనుల పంచాయితీపై సమగ్రంగా ముచ్చటించారు." జనానికి ఏ తిప్పలు రాకుండా మెరుగైన సేవలు ఇయ్యాలె. అన్ని శాఖల అధికారులు లడాయిలు పడకుండా కలిసికట్టుగా పని చేయాలంటూ పెండింగ్‌లో ఉన్న డెవలప్‌మెంట్ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే గట్టిగా సూచించిండు..



## ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డితో బీజేపీ లీడర్ల ముచ్చట..

### ఆ పాతబస్తీల స్వీపర్లను బీఎల్‌ఓలుగా తీసేయాలె అని వినతి!


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 18:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డిని ఇయ్యాల బీజేపీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, వేముల అశోక్ లీడర్‌షిప్‌లో పోయిన ఈ టీం.. జూన్ 25 నుండి జూలై 24 వరకు నడిచే 'ఇంటింటి ఓటర్ల సర్వే' ముచ్చటపై మాట్లాడారు. పాతబస్తీ, సికింద్రాబాద్‌లోని కొన్ని ఏరియాల్లో జీహెచ్‌పీ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, మలేరియా సిబ్బంది, స్వీపర్లను బీఎల్‌ఓలుగా పెట్టడం ఏందీ? అని అడగింది. వారి బదులు చదువుకున్నోళ్లను బీఎల్‌ఓలుగా నియమించాలని కోరింది. అట్లనే ప్రతి బీఎల్‌ఓ దగ్గర ఫారం-6, ఫారం-8 అప్లికేషన్లు అందుబాటులో ఉంచాలని, రోజుకు ఎన్ని తీసుకుంటారో చెప్పాలన్నారు. సంతకాలతో ఫైనల్ బీఎల్‌ఓల లిస్టు రెండు రోజుల్లో జిల్లా ఆఫీసుల దొరుకుతుందని సారు చెప్పారు. వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి పైరవీలు చేయకూడదని, పనులు సక్కగ చేయాలని ఆర్డర్లు వేశారు. ఈ మీటింగ్‌లో బీజేపీ లీడర్లు ఏడెల్లి అజయ్ కుమార్, పొన్నా వెంకట్రమణ, కొల్లూరు పవన్ ఉన్నరు.

## మంటల్లో కాలిన అశోక్‌కు బీఆర్ఎస్ లీడర్ల ఆసరా..

### 'నేనున్నా' అంటూ సురేష్ గౌడ్ పైసల సాయం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 18:** ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఒళ్లంతా కాలిపోయి బాధపడుతున్న అశోక్ ను ఈరోజు పొద్దుగాల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ పరామర్శించారు. అసలు ప్రమాదం ఎట్లా జరిగింది, ఏమైంది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అశోక్ పరిస్థితి చూసి చలించిపోయిన సురేష్ గౌడ్.. వెంటనే ఆయన చేతిలో కొంత నడుమ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం పెట్టి 'నేనున్నా.. నీకేం కాదు' అంటూ కొండంత భరోసా ఇచ్చారు. ఇకముందు కూడా వైద్య ఖర్చులకు గాని, మిగిలిన ఏ పైసలు అవసరమన్నా తనవంతు సహాయం చేస్తానని మాట ఇచ్చారు. అశోక్, అశోక్ పూర్తిగా కోలుకొని మంచిగైనంక.. ఆయన బతుకుదెరువు కోసం 'డబ్బా' (చిరు వ్యాపార దుకాణం) పెట్టుకోవడానికి ఖర్చంతా తానే భరిస్తానని పెద్దమనసు చాటుకున్నారు. ఇదే టైంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు గంగిశెట్టి లిఖిత అమర్‌నాథ్ గౌడ్ మాట్లాడుతూ.. అశోక్ ఇండ్లల్ల తిండికి ఇబ్బంది కాకూడదని 25 కేజీల సంచి రైస్ బాగ్ ను ఇప్పిస్తామని ఆ కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ ఆపన్నహస్తం అందించే కార్యక్రమంలో సాయిరాం గౌడ్, ఎన్పీఆర్డీ ఇండియా గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ మంద బిక్షపతి యాదవ్, రాష్ట్ర నాయకుడు కసా ప్రవీణ్ పాల్గొని అశోక్ కుటుంబానికి ధైర్యం చెప్పిన్రు..





## బర్కత్‌పురల మోదీ 12 ఏండ్ల పాలన ముచ్చట..

### బీజేపీ ఆఫీసుల ఫొటోల ఎగ్జిబిషన్ ధూంధాం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 18:** ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి ప్రధానిగా 12 ఏళ్ల సుదీర్ఘ పాలన పూర్తయింది. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ లంకల దీపక్ రెడ్డి లీడర్‌షిప్‌లో జరిగిన ఈ ప్రోగ్రామ్‌కు మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి చీఫ్ గెస్ట్‌గా వచ్చి రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. స్టేట్ బీజేపీ జనరల్ సెక్రటరీ గౌతమ్ రావు కూడా ఇందులో ఉన్నారు.

ఈ సందర్భంగా చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. మోదీ 12 ఏండ్ల పాలనలో దేశంలోనే పవర్‌ఫుల్‌గా తయారైందని, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ లాంటి స్కీములతో పేదోళ్ల బతుకులు మారాయని చెప్పారు. గౌతమ్ రావు మాట్లాడుతూ.. స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియాతో యువతకు, సామాన్యులకు ఎంతో మేలు జరిగింది, 2047 నాటికి వికసిత్ భారత్ కోసం అందరం కలిసి నడువాలె అని అన్నడు.

ఈ ఎగ్జిబిషన్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన రోడ్ల పనులు, మహిళల కోసం తెచ్చిన పథకాలు, రైతుల ముచ్చట్లను ఫొటోల రూపంలో పెట్టారు. ఈ సంబురంలో బీజేపీ లీడర్లు ఏడెల్లి అజయ్ కుమార్, గడ్డం వెంకటస్వామి, జె.ఎల్. రాహుల్ చంద్ర, మోతుకుల శ్యామ్ రాజ్, మాజీ కార్పొరేటర్లు ఉమా రమేష్, అమృత, డివిజన్ అధ్యక్షులు నరేష్ గౌడ్, ప్రశాంత్, వంశీతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు ఉన్నారు.



## ఎట్టకేలకు శాంతినగర్ జనం లొల్లి సర్దమణిగింది..

### కోటి 31 లక్షల రిటర్నింగ్ వాల్ పనులకు వీహెచ్ శంకుస్థాపన!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 18:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్ శాంతినగర్‌లోని బతుకమ్మ కుంట ఓపెన్ నాలతోని ఇక్కడి జనం గత కొద్దికాలంగా నరకం చూస్తున్నారు. నాలా పక్కన రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో వర్షం పడితే చాలు ఎప్పుడు ఏమైతదో అని భయంగా బతుకుతున్నారు. దీనిపై జనం మొరపెట్టుకోగా.. ఎట్టకేలకు ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) చొరవతో ఈ పంచాయితీ ఒక కొలిక్కి వచ్చింది. శాంతినగర్ బతుకమ్మ కుంట ఓపెన్ నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి సర్కారు కేటాయించిన రూ.1 కోటి 31 లక్షల ఖర్చుతో కూడిన పనులకు ఇయ్యాల వి.హనుమంతరావు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. భూమి పూజ చేసి పనులను ధూంధాంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. జనం కష్టాలను తీర్చడమే తన మొదటి ధ్యేయమని, ఈ గోడతో కాలనీవాసుల పెద్ద పెద్ద ఇబ్బందులు తొలగిపోతా యని చెప్పారు. ఈ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో జీహెచ్‌సీ అధికారులు డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, ఈ ప్రవీణ్, ఏఈ రామ్ రెడ్డి, సూపర్‌వైజర్ రవీందర్‌లు పాల్గొని పనులు జల్దీ పూర్తి చేస్తమని అన్నరు.

కాంగ్రెస్ లీడర్లు పిసి జనరల్ సెక్రటరీ ఆర్. లక్ష్మణ్ యాదవ్, పీసీసీ సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పి. నారాయణస్వామి, కోటం అనిల్, రావుల సుధాకర్, కోట్ల కిరణ్, సీపీఎం లీడర్ మహేందర్, జంగయ్య, అందే శ్రీశైలం కురుమ, డాక్టర్ ఎం.ఎన్.చారి, సుబ్బారావు, బాల కృష్ణ, పురమల్ బాటి, రామ్ గోపాల్ కచ్వా, ఉమ్మి చంద్ బాటి, రామ్ కిషోర్ కచ్వా, పోకర్ జి, పవర్ లాల, సజ్జన్ బాటి, రామ్ స్వరూప్ కచ్వా, మహావీర్ జైన్ మరియు బస్తీ జనాలు పెద్ద ఎత్తున తరలివచ్చి శంకుస్థాపన పనులను చూసి మురిసిపోయారు.



## ముత్యాలబాగ్‌ల తాగునీళ్ల తిప్పలు..

### జనంతో వాటర్ బోర్డుకు పరుగెత్తిన మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 18:** హిమాయత్‌నగర్ డివిజన్ ముత్యాలబాగ్ ఏరియాలో తాగునీళ్లు రాక జనం గొంతు బాదుకుంటున్నారు. నీళ్ల సమస్య ముదిరిపోవడంతో ఇక్కడి జనాల్లంతా కలిసి హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దృష్టికి ఈ ముచ్చటను తీసుకెళ్లారు. సమస్య వినడమే ఆలస్యం.. మహాలక్ష్మివెంటనే యాక్షన్ లోకి దిగి, కాలనీ జనాలను వెంటబెట్టుకొని జలమండలి ఆఫీసుకు పరుగెత్తారు. అక్కడ వాటర్ బోర్డు మేనేజర్ మునావర్‌ను కలిసి ముత్యాలబాగ్‌ల నీళ్లు రాక జనం పడుతున్న తిప్పలను కండ్లకూ కట్టినట్టు వివరించారు. ఎందుకు నీళ్లు సక్కగ ఇస్తలేరని నిలదీశారు. ప్రస్తుతం ఎండల వల్లనో, ఇతర కారణాల వల్లనో భూమిల 'గ్రౌండ్ లెవెల్ వాటర్' (భూగర్భ జలాలు) బాగా పడిపోయాయని, అందుకే నీళ్ల సప్లైల ఈ రకమైన సమస్యలు వస్తున్నాయని లొల్లి ఏంటో చెప్పారు. "నీళ్ల సమస్య ఉన్న ముచ్చట నిజమే. మేము వెంటనే ఫోకస్ పెడతాం. ఇబ్బంది లేకుండా జల్దీ చర్యలు తీసుకుంటూ, కాలనీకి సక్కగ నీళ్లు వచ్చేటట్టు మా వంతు ప్రయత్నం చేస్తాం." అని జలమండలి మేనేజర్ మునావర్ చెప్పిండు..

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## ఐదో రోజూ గ్రీన్ సిగ్నల్.. లాభాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్!

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్ డెస్క్, జూన్ 18:** స్టాక్ మార్కెట్ మళ్లీ జోరు చూపించింది. గురువారం రోజంతా ఊగిసలాట నడిచినా.. చివరి గంటలో పెట్టుబడిదారుల కొనుగోళ్లతో మార్కెట్ గ్రీన్‌లో క్లోజ్ అయింది. ఇలా వరుసగా ఐదో రోజు కూడా సెన్సెక్స్, నేటి ట్రేడింగ్‌లో ఐటీ, ఇంధనం, వస్తువుల షేర్లు కాస్త డల్‌గా కనిపించినా.. మీడియా, ఫార్మా, పీఎస్యూ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు, రియల్టీ రంగాల షేర్లకు మంచి డిమాండ్ వచ్చింది. ఇక బ్రాడర్ మార్కెట్ కూడా జోష్‌లోనే కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు చెరో 0.4 శాతం మేర పెరిగాయి. రోజంతా టెన్షన్ పెట్టిన మార్కెట్.. చివరికి పెట్టుబడిదారుల ముఖాలపై నవ్వులు పూయించింది. నిఫ్టీ 24,200 మార్కుకు అతి దగ్గరగా నిలవడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.





## కవితక్క చెప్పిన ముచ్చట్లు..
### ఇక నొసలు గుద్దుకున్నట్టే!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 18:** టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఒక నేషనల్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గట్టి ముచ్చట్లే మాట్లాడింది. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ బతికి బట్టకట్టిందంటే అది ముమ్మాటికీ తన వల్లేనని సెప్పింది.బీజేపీలో కలిపేద్దాం అనుకున్నారు: "నేను జైల్లో ఉన్నప్పుడు పార్టీని తీసుకపోయి బీజేపీలో కలిపేద్దామని కొందరు నా దగ్గరికి వచ్చిండ్రు. కానీ నేను అస్సలు ఒప్పుకోలేదు. తప్పు చేయలేదు కాబట్టి ఎప్పటికైనా బెయిల్ మీద బయటకొస్తా, పార్టీని ఖతం చేయొద్దని ఖరాకండిగా చెప్పారు." నన్ను పార్టీలకెళ్ళి వెళ్లగొట్టిండ్రు: "నేను బయటకి రాలేదు, నన్నే వెళ్లగొట్టిండ్రు. కేటీఆర్ మీద ఆరోపణలు వస్తే పార్టీ అంతా ఒక్కటై నిలబడ్డది. అదే నా మీద బీజేపీ వాళ్లు తప్పుడు కేసులు పెట్టి, సోషల్ మీడియాలో బతుకమ్మను అవమానిస్తూ మార్ఫింగ్ ఫోటోలు పెడితే పార్టీల ఒక్కడు కూడా నోరు విప్పలేదు. ఇదంతా చూస్తే ఇక్కడ మగవాళ్ల పక్షమే నడిచింది . బీసీల పంచాయితీ: "జైలుకుపోయే ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాను. అది పార్టీలో కొందరికి నచ్చలేదు. నా వివరణ కూడా తీసుకోకుండా రాత్రికి రాత్రే సస్పెండ్ చేసిండ్రు. వెంటనే నా ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు.. ఇక కేసీఆర్ పిలిచినా పోను ..బీఆర్ఎస్ చేసిన కొన్ని తప్పుల వల్లే అసెంబ్లీల ఓడిపోయింది. కాంగ్రెస్ పాలన దారుణంగా ఉంది, బీజేపీ తెలంగాణకు ఏంచేయదు. బీఆర్ఎస్ ఎట్లాగో ఆప్షన్ కాదు. అందుకే ఇక నేను నా సొంత దారినే చూసుకుంటా. ఒకవేళ కేసీఆర్ మళ్లీ వెనక్కి రమ్మని పిలిచినా నేను అస్సలు పోను!" అని తెగేసి చెప్పింది.

## నీట్ రాసే పోరగాళ్లకు రేవంత్ సర్కారు బంపర్ ఆఫర్..
### ఎగ్జామ్ రోజు ఆర్టీసీ బస్సులు ఫ్రీ!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 18:** నీట్ రీ-ఎగ్జామ్ రాసే విద్యార్థులకు తెలంగాణ గవర్నమెంట్ గట్టి తీపి కబురు చెప్పింది. ఈ నెల జూన్ 21న జరిగే పరీక్ష రోజున టీజీఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణం చేయొచ్చని ప్రకటించారు. పరీక్షకు పోయేటోళ్లు కండక్టర్ అన్నకు తమ 'హాల్ టికెట్' చూపిస్తే సరిపోతది. ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఫ్రీగా ఎగ్జామ్ సెంటర్లకు చేరవేస్తారు.ఎన్ఎస్‌యూఐ నాయకులు విజ్ఞప్తితో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ముచ్చటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పల్లెకెళ్లి హైదరాబాద్ లాంటి సిటీలకు వచ్చే పేద విద్యార్థులకు పైసల భారం పడొద్దని సీఎం సానుకూలంగా స్పందించి గీ ఆర్డర్




పాస్ చేసిండు.మొన్న నీట్ పరీక్షల్లో జరిగిన తిక్కమకల వల్ల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మళ్లీ ఎగ్జామ్ పెడుతుంది కదా.. అందుకే పోరగాళ్ల మీద అదనపు పైసల భారం పడొద్దని సర్కారు ఈ మంచి పని చేసింది.

## భార్య మోసం రుజువు చేసిన భర్తకు కోర్టు అండ.. రూ.15 లక్షల పరిహారం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** పెళ్లయ్యాక కూడా భార్య అక్రమ సంబంధం ఉందని, అతడిని మోసం చేసి తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందని ఓ భర్త వేసిన కేసులో కేరళలోని పతనంతిట్ట ఫ్యామిలీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఆధారాలతో తన వాదనను నిరూపించిన భర్తకు అనుకూలంగా కోర్టు తీర్పునిచ్చింది.భార్యతో పాటు ఆమె తల్లి, సోదరులు, ప్రియుడు కూడా ఈ వ్యవహారంలో బాధ్యులేనని కోర్టు తేల్చింది. బాధిత భర్తకు, అతడి కుటుంబానికి జరిగిన పరువు నష్టానికి గాను రూ.15 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. అంతేకాదు, 2018 నుంచి ఈ మొత్తంపై 6 శాతం



వడ్డీ కూడా చెప్పింది. పెళ్లి సమయంలో ఇచ్చిన 32 గ్రాముల బంగారు ఆభరణాలను తిరిగి అప్పగించాలని కూడా కోర్టు ఆదేశించింది. ఈ తీర్పు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## టెలిగ్రామ్‌కు పంగనామాలు.. అది యాప్ కాదు, 'డార్క్‌వెబ్' అంటున్న కేంద్ర ప్రభుత్వం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:**
ఇక టెలిగ్రామ్ ముచ్చట ముగిసేటట్టే కనిపిస్తుంది. ఆ యాప్ చుట్టూ కేంద్ర ప్రభుత్వం గట్టిగానే ఉచ్చు బిగిస్తోంది. మొన్నటికిమొన్న నీట్ రీ-ఎగ్జామ్ లొల్లి నడుస్తున్నప్పుడు.. పరీక్ష ముగిసేదాకా టెలిగ్రామ్‌ను వాడకుండా కేంద్రం బ్యాన్ విధించింది కదా.. దాని మీద ఇప్పుడు పెద్ద పంచాయితీయే నడుస్తుంది.

మమ్మల్ని ఎట్లా బ్యాన్ చేస్తారు?" అంటూ టెలిగ్రామ్ కంపెనీ వాళ్లు ఢిల్లీ హైకోర్టుల కేసు వేసిండ్రు.దీనికి ప్రతిగా కేంద్ర ప్రభుత్వం కోర్టుల ఒక అఫిడవిట్ కౌంటర్ దాఖలు చేసింది. "అయ్యా.. ఆ టెలిగ్రామ్ అనేది ఇప్పుడు మామూలు మెసేజ్ యాప్ కాదు.. అదొక డేంజర్ 'డార్క్ వెబ్' లెక్క తయారైంది" అని గట్టి ఆరోపణలు చేసింది.సర్కారు కళ్లు గప్పి తిరిగే సైబర్ మోసగాళ్లు, ఉగ్రవాదులు, దొంగ నా కొడుకులు అందరికీ టెలిగ్రామ్ పెద్ద ఫోస్టర్ లాగా మారిందని కేంద్రం మొత్తుకుంది.

నేరగాళ్లు చట్టానికి దొరకకుండా తప్పించుకోవడానికి దీనినే వాడుతున్నారని చెప్పింది.నీట్ లాంటి పెద్ద పెద్ద పరీక్షల పేపర్లు లీక్ చేయడం, సైబర్ మోసాలు చేయడం, ఉగ్రవాద ప్రచారాలు, చిన్న పిల్లల అశ్లీల వీడియోలు అమ్మడం, గంజాయి-డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, పైసల దందా.. ఇలాంటి ఎన్నో దౌర్భాగ్యపు పనులకు టెలిగ్రామ్ వేదికగా కేంద్రం కోర్టుకు




వివరించింది.టెలిగ్రామ్‌ల ఉన్న 'ప్రైవసీ ఫీచర్ల' (రహస్య ఆప్షన్ల) వల్ల అసలు ఆ తప్పుడు పనులు ఎవడు చేస్తున్నాడో, ఎక్కడి నుంచి కనిపెట్టడం మా పోలీసుల వల్ల కూడా లేదని, సమాజంలో గొడవలు పెట్టడానికి, అబద్ధాల ప్రచారం చేయడానికి ఇది అడ్డాగా మారిందని కేంద్రం కోర్టు తేల్చి చెప్పింది.




## రేవంత్ సర్కారుకు గట్టి షాక్..
### రాయదుర్గం భూములపై హైకోర్టు బ్రేక్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 18:** రేవంత్ రెడ్డి సర్కారుకు హైకోర్టుల పెద్ద చుక్కెదురైంది. రాయదుర్గం ఐటీ హబ్‌ల ఉన్న ప్రభుత్వం భూములను అమ్మకానికి పెడుతూ గవర్నమెంట్ మొన్నటికిమొన్న వేలం పాటలు వేసింది కదా.. దాని మీద హైకోర్టు మూడు వారాల దాకా 'స్టే' ఇస్తూ బ్రేకులు వేసింది.తెలంగాణ సర్కారు వేలం వేసిన భూముల్లో కొంత జాగ తమదేనంటూ దేశంలోనే పెద్ద బ్యాంకైన 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' గట్టి పంచాయితీ పెట్టింది."అరె.. మా జాగను మీరెట్లా వేలం వేస్తారు?" అంటూ ఎస్బీఐ యాజమాన్యం తెలంగాణ హైకోర్టు రిట్ పిటిషన్ వేసింది. కోర్టు తీర్పు ఇగో ఇట్లా ఉంది: ఈ పంచాయితీ మీద విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. ఇరుపక్షాల లొల్లి మొత్తం విన్నది. ఆఖరుకు రాయదుర్గం భూములను మూడు వారాల పాటు నిలిపేయాలని (స్టే) ఆర్డర్ ఇచ్చింది. అంతేకాకుండా, ఈ మూడు వారాల లోపు దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రేవంత్ సర్కారుకు గట్టిగా ఆదేశాలు జారీ చేసింది.



## పాకిస్థాన్‌లో అంతా ఆర్మీ, ఐఎస్ఐ పెత్తనమే..
### ఆ దేశ రక్షణ మంత్రే గుట్టు విప్పేసిండు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, జూన్ 18:** పాకిస్తాన్‌ల ప్రజాస్వామ్యం అనేది ఉత్త ముచ్చటనే.. అక్కడ అంతా తెరవెనుక ఆర్మీ, వాళ్ల గూఢచారి సంస్థ 'ఐఎస్ఐ' చెప్పినట్టే నడుస్తదని లోకమంతా అనుకునే పచ్చి నిజం ఇప్పుడు బయటపడ్డది. వేరేటోళ్లు ఎవరో కాదు.. స్వయంగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫే అసెంబ్లీలో నిలబడి గీ బాంబు పేల్చిండు."మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఏలుబడిల ఐఎస్ఐ చీఫ్‌గా ఉన్న జనరల్ ఫైజ్ హమీద్‌కు సర్కారు ఫుల్ పవర్స్ ఇచ్చింది. ఆయన ఏకంగా అప్పటి స్పీకర్ ఇంట్ల జరిగిన పెద్దల మీటింగులకు వచ్చి కూర్చొని.. చట్టసభల ఏ తీర్మానాలు తీసుకోవాలో, ఏవీ వద్దకు ఆర్డర్లు వేసి శాసించిండు" అని రక్షణ మంత్రి ఖరాకండిగా ఒప్పుకున్నాడు.ప్రజాప్రతినిధులు ఉండాల్సిన చట్టసభలు కాస్తా.. ఐఎస్ఐ చేతిల బొమ్మల్లాగా మారి పోయాయని, చట్టసభల నిర్ణయాలను కూడా వాళ్లే మార్చేసిండ్రని అసెంబ్లీలో మొత్తుకున్నాడు.

## రైతన్నలకు కేబినెట్ పండగ ముచ్చట..
### ఈ నెల 30న ఖాతాల్లోకి 'రైతు భరోసా' పైసలు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 18:** తెలంగాణల ఉన్న రైతులకు రేవంత్ రెడ్డి సర్కారు గట్టి శుభవార్తే చెప్పింది. వానాకాలం పంట పెట్టుబడి సాయం కోసం రైతులందరూ ఎప్పుడెప్పుడా అని కళ్లు కాయలు కాచేలా ఏర్పాటురైతు భరోసా' నిధుల విడుదలకు రాష్ట్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది.ఈ నెల 30వ తారీఖున ఖమ్మం జిల్లా మధిరల పెట్టే భారీ బహిరంగ సభల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ కోసం ఈ పైసలను రైతుల ఖాతాల్లో వేయబోతున్నారు. ఇవాళ సచివాలయంలో జరిగిన మంత్రుల భేటీల మేరకు గట్టి నిర్ణయం తీసుకున్నారు.వరుసగా 10 రోజులు: జూన్ 30న మొదలుపెట్టి.. వరుసగా ఒక 10 రోజుల పాటు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి ఈ నిధులను నేరుగా జమ చేయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది.సరిగ్గా సమయానికి సాయం: ఇప్పుడు రాష్ట్రమంతా నైరుతి రుతుపవనాలు వచ్చి మోస్తరు నుంచి భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. చేలలో వానాకాలం దుక్కులు దున్ని, విత్తనాలు నాటేందుకు రైతన్నలు రెడీ





అవుతున్నాయి. సరిగ్గా ఇట్లాంటి టైంల చేతికి పైసలు అందడంతో రైతుల మొహాల్లో నవ్వులు కనిపిస్తున్నాయి.

## తమిళనాడుల పెద్ద పంచాయితీ.. సీఎం విజయ్ వైపు మొగ్గుతున్న వైగో తాత!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** తమిళనాడు రాజకీయాల పెద్ద తిరుగబోతే నడుస్తోంది. ఎప్పటి నుంచో ఉన్న సీనియర్ లీడర్ వైగోకు సంబంధించిన ఎండీఎంకే పార్టీ.. ఇప్పుడున్న డీఎంకే కూటమి నుంచి బయటకి వచ్చేయాలని గట్టిగానే డిసైడ్ అయిందట. సినిమా హీరో, ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన సి. జోసెఫ్ విజయ్ పార్టీకి దగ్గరై, దోస్తీ కట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నెల 27వ తారీఖున ఎండీఎంకే పార్టీ పెద్ద మీటింగ్ పెట్టుకోబోతుంది. ఆ రోజే "ఇక డీఎంకే తోటి మాకు కుదరదు.. పొత్తులకెళ్ళి బయటకు వచ్చేస్తున్నాం" అని ఖరాఖండిగా ప్రకటించే అవకాశం లేదని పార్టీల ఉన్నోళ్లు చెప్పుకుంటున్నారు. కూటమి మారడం అనుకున్నంత ఈజీ కాదు. ఎందుకంటే.. గత



ఎన్నికల్లో వైగో పార్టీ గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు డీఎంకే వాళ్ల 'ఉదయించే సూర్యుడు' గుర్తు మీద పోటీ చేసి గెలిచిండ్రు. ఇప్పుడు వాళ్లు డైరెక్ట్‌గా పోయి విజయ్ సర్కారుకు జై కొడితే చట్టపరంగా ఇబ్బందులు వస్తాయి.అందుకే ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు ఫస్ట్ తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. ఆ తర్వాత వచ్చే ఉప ఎన్నికల్లో (బై-ఎలక్షన్స్) మళ్లీ నిలబడి గెలిచి.. ఆ వెనుకే అఫీషియల్‌గా విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన పక్కా స్కెచ్ వేసినట్టు. మొత్తానికి విజయ్ ముఖ్యమంత్రి అయిన తమిళనాడు రాజకీయాలు గిరగిరా తిరుగుతున్నాయి. వైగో సీనియర్ కూడా విజయ్ వైపు వస్త లాంటి అక్కడ పాత కూటములకు గుబులు పట్టుకుంది!



## అమిత్ షాతో అమెరికా రాయబారి ముచ్చట్లు..
### ఉగ్రవాదుల ఆట కట్టించేందుకే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** మన హోంమంత్రి అమిత్ షాను.. ఇండియాలో ఉండే అమెరికా రాయబారి సెర్గియా గోర్ ఢిల్లీలో ఉన్న ఆయన ఇంట్ల కలిసిండు. మొన్నటికిమొన్న జీ7 సదస్సుల మోడీ, అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుకున్న మరుసటి రోజే గీ మీటింగ్ జరగడంతో దీనికి గట్టి ప్రాధాన్యత సంతరించుకుంది. ఉగ్రవాదాన్ని ఎట్లా ఖతం చేయాలి? గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల దందాను ఎట్లా ఆపాలి? సరిహద్దుల కాపలా ఎట్లా గట్టిగ పెట్టాలి? రెండు దేశాల్లో దొంగతనాలు, తప్పుడు పనులు చేసి తప్పించుకు తిరుగుతున్న నేరగాళ్లను ఎట్లా పట్టుకోవాలంటే దానిపై ఇద్దరు కలిసి గట్టిగనే చర్చించిండ్రు.అమిత్ షాతో మీటింగ్ తర్వాత అమెరికా రాయబారి సెర్గియా గోర్ 'ఎక్స్' (ట్విట్టర్) ల సూచనలూ.. "షాతోటి భలే ముచ్చట జరిగింది. ఉగ్రవాదంపై కలిసి కొట్లాడటం, సరిహద్దుల భద్రత, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడంపై మంచి నిర్ణయాలు తీసుకున్నాం" అని జెప్పిండు.

ఇటు పక్క జీ7 సదస్సులతో కలిసిన మోడీ, ట్రంప్ కూడా.. రెండు దేశాల మధ్య వ్యాపారం, రక్షణ రంగం, ముచ్చట్లపై రివ్యూ చేసిండ్రు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నడవాలన్నా, సముద్ర ప్రయాణాలు సేఫ్‌గా ఉండాలన్నా 'హార్మూజ్ జలసంధి' తెరిచి ఉండటం చాలా ముఖ్యమని మోడీ ఈ సందర్భంగా చెప్పాలి.



## ఆర్టీసీ దోస్తులకు బంపర్ ఆఫర్..
### జూలై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 18:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గట్టి తీపి కబురు చెప్పారు. పూర్వం ఆర్టీసీ సమ్మె జరిగినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం.. ఆర్‌పీఎస్-2021కి సంబంధించిన 11 శాతం ఫిట్‌మెంట్‌ను ఈ జూలై 1వ తారీఖు నుంచే ఇస్తున్నట్లు ఖరాఖండిగా ప్రకటించింది.సచివాలయంలో జరిగిన పెద్దల మీటింగ్‌ల మంత్రి చెప్పిన అసలు ముచ్చట్లు ఇగో ఇట్లా ఉన్నాయి:ఎప్పటి నుంచో గుర్తింపు గుర్తింపు సంఘాల ఎన్నికల పంచాయితీని తేల్చాలని మంత్రి ఆర్డర్ వేసిండు. ఎన్నికల అధికారితో మాట్లాడి, వెంటనే ఎలక్షన్ల ప్రాసెస్ మొదలుపెట్టాలని అధికారులకు చెప్పిండు. మొన్నటికి మొన్న ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ఆర్టీసీ ఉద్యోగి శంకర్ కుటుంబానికి తోటి ఉద్యోగులు పోగుచేసిన రూ.1 కోటి చెక్కును అర్జంటుగా అందజేయాలని చెప్పిండు. దానితో పాటు వాళ్ల ఇంట్ల ఒకరికి నౌకరి, ఒక ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే పనులను గిరగిరా పూర్తి చేయాలన్నారు.యాక్సిడెంట్ బీమా స్కీమ్ ఇప్పటిదాకా చనిపోయిన 11 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున చెక్కులు ఇచ్చినట్లు మంత్రి గుర్తు చేసిండు.మొత్తానికి మన ప్రజా పాలన ప్రభుత్వం వచ్చి 30 నెలలు అయిన సందర్భంగా.. ఆర్టీసీ కార్మికుల మొహాల్లో నవ్వులు పూయించేందుకు పొన్నం అన్న గట్టి నిర్ణయాలే తీసుకున్నాడు!

## చైనా 'వాటర్ బాంబ్'..
### బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యామ్.. మన ఇండియాకు కొత్త తలనొప్పి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** మన దేశానికి ఎంతో ముఖ్యమైన బ్రహ్మపుత్ర నదిపై చైనా గట్టి స్కెచ్ వేసింది. మన బోర్డర్‌కు (అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుకు) ఉత్త 50 కిలోమీటర్ల దూరంలోనే.. ప్రపంచంలోనే అతిపెద్ద 'మెగా హైడ్రో పవర్ ప్రాజెక్టు' కట్టేందుకు పనులను గిరాగిరా ఉరుకులు పెట్టిస్తోంది. దీనివల్ల మన ఇండియాకు, ముఖ్యంగా అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు పెద్ద ముప్పే పొంచి ఉందని జనాలు భయపడుతున్నారు. టిబెట్‌లోని యార్లుంగ్ సాంగ్పో (దీనినే మనదేశంలో బ్రహ్మపుత్ర అంటాం) నదిపై చైనా దాదాపు 160 బిలియన్ డాలర్ల (లక్షల కోట్లకు పైగా) పైసలతో ఐదు



డ్యామ్‌ల సిరీస్ కడుతోంది. ఇది చైనాలో ఇప్పుడున్న అతిపెద్ద 'త్రీ గోర్జెస్ డ్యామ్' కంటే మూడు రెట్లు ఎక్కువ కరెంట్‌ను పుట్టిస్తదట! చైనాకు బుద్ధి ఎప్పుడూ వంకరనే కదా! నది నీళ్ల ప్రవాహాన్ని వాళ్లు ఎప్పుడైనా మన మీదికి 'ఆయుధం' లాగా (వాటర్ బాంబ్) వాడే ప్రమాదం ఉంది. వాళ్లకు కోపం వస్తే గేట్లు ఎత్తి దిగువన ఉన్న మన అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లను ముంచేయొచ్చు.. లేదంటే నీళ్లను ఆపేసి కరవు తీసుకురావచ్చు.

ఈ బ్రహ్మపుత్ర నది మన ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న కోట్లాది మంది జనాలకు, పశుపక్షాదులకు, వ్యవసాయానికి ముఖ్య ఆధారం. ఇప్పుడు డ్రాగన్ కంట్రీ ఈ నీళ్లను గుప్పిట్లోకి తీసుకుంటే.. భవిష్యత్తులో మన పర్యావరణానికి, భద్రతకు పెద్ద దెబ్బ పడుతుంది.



## అమెరికా-ఇరాన్ దోస్తీ ముచ్చట..
### పంచాయితీ తెంచేందుకు స్విట్జర్లాండ్‌ల మొదటి మీటింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** ఎప్పుడూ కత్తులు దూసుకునే అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మొన్నటికిమొన్న గట్టి శాంతి ఒప్పందం కుదిరింది కదా.. ఇప్పుడు దాన్ని పక్కాగా అమలు చేయడం కోసం ఇరు దేశాలు నడుం బిగించినయి. దీనికి సంబంధించిన మొదటి విడత చర్చలు రేపు శుక్రవారం స్విట్జర్లాండ్‌ల ఉన్న బుర్గెన్‌స్టాక్ పర్వత ప్రాంత రిసార్ట్‌ల జరగబోతున్నాయని స్విస్ గవర్నమెంట్ తేల్చి చెప్పింది.మధ్యవర్తులతో కలిసి పెద్ద మీటింగ్: స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ చెప్పిన దాని ప్రకారం.. ఈ మీటింగ్‌ల కేవలం అమెరికా, ఇరాన్ పెద్దలే కాకుండా, వీళ్ల పంచాయితీని దగ్గరుండి తీరుస్తున్న పాకిస్థాన్, ఖతార్ దేశాల ప్రతినిధులు కూడా కూర్చోబోతున్నారు. ఒప్పందాన్ని ఎట్లా ముందుకు తీసుకుపోవాలనే ప్రాథమిక ముచ్చట్లన్నీ ఇక్కడే తేల్చనున్నారు.పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) ల గొడవలు బంద్ అయి ప్రశాంతంగా ఉండటమే తమకు కావాలని, అందుకే తాము అమెరికా, ఇరాన్, పాకిస్థాన్, ఖతార్ దేశాలతో నిరంతరం మాట్లాడుతున్నామని స్విస్ పెద్దలు చెప్పారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

## జాతి వైరాన్ని మరిచిన కోతి-కుక్క..
# గోదావరిఖనిలో అరుదైన దృశ్యం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** కోతిని చూస్తే కుక్క వెంట పడుతుంది. కుక్కను చూస్తే కోతి పరుగు పెడుతుంది.. కానీ, ఇందుకు పూర్తి విరుద్ధంగా పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో ఓ అరుదైన ఘటన ఆవిష్కృతమైంది. జాతి వైరాన్ని మరిచి ఓ కుక్క, కోతి ప్రాణ స్నేహితులుగా మారాయి. దోస్త్ మేరా దోస్త్ అన్నట్లుగా సరదాగా ఆడుకున్నాయి. నిత్యం భక్తులతో కిటకిటలాడే గోదావరిఖని కోదండ రామాలయ ప్రాంగణంలో ఈ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అరుదైన ఈ దృశ్యాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. స్వార్థం, అసూయ లాంటి అవలక్షణాలతో మానవత్వాన్ని మంటగల్పుతున్న మనుషులు ఉన్న ఈ రోజుల్లో మూగజీవాలు అయి ఉండి కూడా జాతి వైరాన్ని మరచి పరస్పర స్నేహాన్ని చాటుకున్న కుక్క కోతివి చూసి అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పలువురు ఈ సన్నివేశాన్ని అమితాసక్తితో సెల్



ఫోన్ లలో బంధించి సోషల్ మీడియా ద్వారా ప్రపంచం దృష్టికి తీసుకువచ్చారు. మొత్తంగా ప్రకృతిలో జంతువుల మధ్య కూడా ప్రేమ, స్నేహం ఉంటాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది.



## మహేష్ కోసం ఒకరు కాదు ముగ్గురు వెయిటింగ్..
# బాబు ఎవరికీ ఓకే చెప్తాడో..?


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 18:**
మహేష్‌బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో వారణాసి సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్, భారీ కథతో హాలీవుడ్ రేంజ్ లో ఈ సినిని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత మహేష్ బాబు నెక్ట్స్ సినిమా ఏంటి అనే చర్చ మొదలయింది. రాజమౌళితో సినిమా చేసిన తర్వాత నెక్ట్స్ సినిమా ఫ్లాప్ పడుతుందని, ఇది అందరి హీరోలకు జరిగిందని తెలిసిందే.



అందుకే మహేష్ నెక్ట్స్ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. అయితే మహేష్ తో సినిమా చేయడానికి ముగ్గురు దర్శకులు రెడీగా ఉన్నారట. ఒకటి సందీప్ రెడ్డి వంగ. సందీప్ ఇప్పటికే మహేష్ కి కథ చెప్పాడని, ఆ కథకు డెవిల్ అనే టైటిల్ పెట్టారని టాక్ వినిపిస్తుంది. సందీప్ వంగ ప్రస్తుతం ప్రభాస్ స్పిరిట్ తో బిజీగా ఉన్నాడు.

ఆ తర్వాత యానిమల్ సీక్వెల్ ఉంది. మరో దర్శకుడు బుచ్చిబాబు సాన. ఇటీవలే పెద్ది సినిమాతో పెద్ద హిట్ కొట్టిన బుచ్చిబాబు మహేష్ బాబుతో ఓ మైథలాజి కథ తీయాలను కుంటున్నట్టు, ఆల్రెడీ ఒకసారి డిస్కషన్ జరిగిందని ఇటీవల పెద్ది ప్రమోషన్స్‌లో తెలిపాడు. మహేష్‌బాబు ఓకే అంటే బుచ్చిబాబు సినిమా చేయడానికి రెడీగా ఉన్నాడు.

మరో దర్శకుడు అనిల్ రావిపూడి. ఆల్రెడీ మహేష్ బాబుతో అనిల్ రావిపూడి సరిలేరు నీకెవ్వరు సినిమా తీసి హిట్ కొట్టాడు. రాజమౌళి సినిమా తర్వాత ఫ్లాప్ అనే నమ్మకం తప్పించుకోవాలంటే అనిల్ రావిపూడి కరెక్ట్ అని అభిప్రాయపడు తున్నారు. హైప్ లేకుండా చిన్న సినిమాగా సింపుల్ కథతో నవ్విస్తూ ఫ్యామిలీలు కూడా వచ్చేలా అనిల్ రావిపూడి సినిమా చేస్తాడని అందరి నమ్మకం. రాజమౌళి లాగే అనిల్ రావిపూడి కూడా ఫ్లాప్స్ లేకుండా వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు.



# అందానికే అసూయ పుట్టేలా..
## యాంకర్ స్రవంతి క్యూట్ ఫోటోలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 18:**
నటి, యాంకర్ స్రవంతి లేటెస్టుగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. స్లీవ్ లెస్ జాకెట్‌తో అందాలతో కట్టిపడేస్తుంది.

## గోల్డ్ అవుట్‌ఫిట్‌లో గ్లామర్ డోస్ పెంచేసిన.. ప్రీషా సింగ్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 18:** యంగ్ బ్యూటీ ప్రీషా సింగ్ సోషల్ మీడియాలో రోజురోజుకూ తన క్రేజ్‌ను పెంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటోంది. అల్లు శిరీష్ హీరోగా తెరకెక్కిన బడ్డీ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ, ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో పెద్దగా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. అయితే సినిమాల ద్వారా కాకపోయినా సోషల్ మీడియా వేదికగా మాత్రం అభిమానులకు ఎప్పుడూ చేరువగానే ఉంటోంది. తాజాగా ప్రీషా సింగ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని స్టన్నింగ్ ఫొటోలను షేర్ చేసింది. గోల్డ్ కలర్ శారీలో మెరిసిపోయిన ఈ భామ, అందుకు మ్యాచ్ అయ్యే స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి తన స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది.

## ఆడవేషమేసి పదుల సంఖ్యలో మగమహారాజులకు
# వలపు వల...ఇదీ కిలాడీ గాడి యవ్వారం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** ఏపీ అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఒక వింత మోసం బయటపడ్డది. ఆడవేషమేసి మగాళ్లను బురిడీ కొట్టించిన ఒక కిలాడీ గాడి యవ్వారం ఇప్పుడు అందరినీ నోరెళ్లబెట్టేలా చేస్తోంది. శివాజీ నగర్‌కు చెందిన పొత్తూరి మోహన కృష్ణమ నాయుడు (30) అనేటోడు ఇంటర్ దాకా చదివి, షార్ట్‌కట్‌లో పైసలు సంపాదించడమే టార్గెట్‌గా పెట్టుకున్నాడు. అందుకోసం వాడు ఎంపిక దారే 'ఆడవేషం'...మధుశ్రీ అలియాస్ హనీ: చీర కట్టినా, మోడరన్ డ్రెస్సులు వేసిన అచ్చం ఆడదాని లెక్కనే తయారయ్యే మోహన కృష్ణమ నాయుడు.. తన పేరును 'మధుశ్రీ' అలియాస్ 'హనీ'గా మార్చుకున్నాడు. తన అందచందాలతో మగమహారాజులకు వలపు వల విసిరి కథ నడిపించాడు. పెళ్లిళ్ల పేరుతో మోసాలు: కొందరు యువకులకు ట్రాప్ చేసి, "నాలాంటి ఆడ, మగ కానీ వాళ్లను పెళ్లి చేసుకుంటే మీ జీవితం బాగుంటది" అని నమ్మించి మాయమాటలు చెప్పాడు. వాళ్లతో తాళి కట్టించుకుని మరీ లక్షల రూపాయలు గుంజాడు. ఇట్లా ఒక్కరు కాదు, ఇద్దరు కాదు.. మదనపల్లితో పాటు పక్కనున్న కర్ణాటకల కూడా పదుల సంఖ్యలో మగాళ్లు ఈ మాయలేడి వలలో పడ్డరు. గుప్తనిధులు, దెయ్యాల పేరుతో దందా: కేవలం పెళ్లిళ్లే కాదు.. ఇళ్లల్లో గుప్తనిధులు ఉన్నాయని, ప్రేతాత్మలు ఉన్నాయని భయపెట్టి పూజల పేరుతో కూడా జనాన్ని గట్టిగానే ముంచాడు. శుభకార్యాలు జరిగే కాడికి పోయి దిష్టినంటూ చేతివాటం



ప్రదర్శించే టోడు. ఈ మాయగాడికి కొందరు పెద్ద మనుషులు, రాజకీయ నాయకులు, పోలీసులతో కూడా మంచి సంబంధాలు ఉన్నట్టు టాక్ నడుస్తోంది. అందుకే ఇన్ని మోసాలు చేసినా, బాధితులు లబోదిబో మంటున్నా ఇప్పటివరకు వాడి మీద ఒక్క కేసు కూడా నమోదు కాలేదని జనాలు గుసగుసలాడుతున్నారు.

మొత్తానికి బాధితులు ఒక్కొక్కరుగా బయటపడి పోలీసులను ఆశ్రయించడంతో ఈ 'మాయల మరాఠీ' యవ్వారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



## ప్రగ్యా అరాచకాలు.. అంతా విప్పేసి..
# పోరగాళ్లు ఫిదా...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 18:**
హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫోటోలను పోస్టు చేస్తూ ఉంటుంది. లేటెస్టుగా ఆమె చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంచుమించు అన్నీ విప్పేసి ఎద అందాలతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది.


## టోన్డ్ బాడీతో..
# పాలక్ ట్రీట్...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 18:** పాలక్ తివారీ పరిచయం అవసరం లేదు. టీవీ నటి శ్వేతా తివారీ నటవారసురాలు. ఈ భామకు సామాజిక మాధ్యమాల్లో భారీ ఫాలోయింగ్ ఉంది.



ముఖ్యంగా పాలక్‌ని ఒక్క ఇన్‌స్టాగ్రామ్‌లోనే 48 లక్షల (4.8 మిలియన్ల)కు పైగా ఫాలోవర్లు అనుసరిస్తున్నారు. ఈ బ్యూటీ ఇన్ స్టా ఫీడ్ నిరంతరం హీటెక్కిస్తూనే ఉంది.

# అర్ధరాత్రి థ్రిల్ కోసం హైస్పీడ్ రైడ్..




### కట్‌చేస్తే తెల్లారేసరికి బ్రేకింగ్ న్యూస్ అయ్యాడు! నుజ్జునుజ్జైన బైక్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:** నగరం నిద్రలోకి జారుకున్నాక నిన్న కేటీఎం డ్యూక్ బైక్ (TS08KB6055) టీఎస్పీఏ వైపు నుంచి కాళీమందిర్ వైపు వెళ్తోంది. తెల్లవారుజామున సుమారు 2:15 గంటల సమయంలో బైక్‌ను నడుపుతున్న యువకుడు మద్యం మత్తులో అతివేగంగా ప్రయాణిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అతివేగం కారణంగా బైక్‌పై నియంత్రణ కోల్పోయిన యువకుడు రోడ్డుమధ్యలో ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డును ఢీకొట్టాడు.

ఢీకొన్న వేగం తీవ్రంగా ఉండటంతో బైక్ పూర్తిగా ధ్వంసమైపోగా, బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే బైక్‌పై వెనుక కూర్చున్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో వెంటనే సమీపంలోని షాదాన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను స్వయంగా బాధితులే మొబైల్ ఫోన్‌లో వీడియో తీయడం గమనార్హం. ప్రమాదం జరిగిన సమయంలో వారు తమ ప్రయాణాన్ని మొబైల్‌లో వీడియో తీస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రమాదంలో మరే ఇతర వాహనం ప్రమేయం లేదని పోలీసులు స్పష్టం చేశారు. బైక్ ఎంత వేగంతో వెళ్తోందనే విషయాన్ని సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర ఎలక్ట్రానిక్ సాక్ష్యాల ఆధారంగా నిర్ధారించనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ప్రమాద తీవ్రతను బట్టి చూస్తే బైక్ అత్యంత వేగంతో వెళుతున్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.

## పెళ్లయిన 45 రోజులకే పాణం తీసుకున్న ఆడబిడ్డ..
# భర్త టార్చర్ తట్టుకోలేక ఉరి!..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 18:**
మహారాష్ట్రలోని అంబర్‌నాథ్‌ల గుండెలు పగిలే ఘోరమైన ఘటన జరిగింది. పెళ్లయి కనీసం నెలన్నర కూడా కాకముందే నవవధువు అనుమానపు మొగుడి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నది. 26 ఏళ్ల విశాఖ తిలేకర్ అనే అమ్మాయికి, ఈ ఏడాది (2026) ఏప్రిల్ 30న డాక్టర్ నితిన్ తిలేకర్‌తో పెళ్లయింది. పెళ్లయిన కొన్ని రోజులకే మొగుడు, అత్తింటివాళ్లు అసలు రంగు బయటపెట్టారు. పుట్టింటి నుంచి తులాల కొద్దీ బంగారం, పైసలు తీసుకురాలేదని విశాఖను రోజూ టార్చర్ పెట్టడం మొదలుపెట్టారు. భర్త నితిన్ తిలేకర్‌కు అనుమానం ఎక్కువ. విశాఖ ఎవరితోనైనా మాట్లాడుతుందేమోనని ఇళ్ల లోపల, బయట సీసీటీవీ కెమెరాలు పెట్టించాడు. పుట్టింటి వాళ్లతో మాట్లాడనిచ్చేటోడు కాదు. కడకు పక్కింటోళ్లతో మాట్లాడినా కొట్టేటోడు. మొన్నటికి మొన్న పక్కింటి మహిళతో మాట్లాడిందని విశాఖను భర్త విపరీతంగా కొట్టాడు. దాంతో ఆ నిస్సహాయురాలు ఏడుస్తూ తన తల్లికి ఫోన్ చేసి తనకు జరుగుతున్న నరకాన్ని చెప్పుకుంది. బిడ్డ బాధను చూసి, ఎట్లనైనా ఇంటికి




తెచ్చుకుందామని తల్లిదండ్రులు బయలు దేరారు. తల్లిదండ్రులు పుట్టింటికి తీసుకెళ్ల డానికి వచ్చేలోపే.. మనస్తాపానికి గురైన విశాఖ తన గదిలో ఉరివేసుకుని పాణం తీసుకున్నాడు. ఈ వార్త వినగానే ఆమె తల్లి దండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

ఘోరంపై శివాజీనగర్ పోలీసులు కేసు ఫైల్ చేశారు. కట్న వేధింపులు, ఆత్మహత్యకు ప్రేరేపించి నందుకు గాను భర్త డాక్టర్ నితిన్ తిలేకర్‌తో పాటు అత్తింటి వాళ్లపై కేసులు పెట్టారు. ప్రధాన నిందితుడైన డాక్టర్ మొగుడిని పోలీసులు జైల్లో పెట్టి విచారిస్తున్నారు. పెళ్లి చేసుకుని పచ్చగా బతకాల్సిన ఒక ఆడబిడ్డ, రాక్షసుడి చేతిల చిక్కి 45 రోజులకే నూరేళ్లు నిండడం అందరినీ కలచివేస్తోంది.

## కన్నప్ప రీ-రిలీజ్‌కు రంగం సిద్ధం..
# మరోసారి వెండితెరపై సందడి

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 18:**
మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన పౌరాణిక చిత్రం 'కన్నప్ప' కొంతకాలం క్రితం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటించగా, ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. మోహన్ బాబు, శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషించగా, ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ ప్రత్యేక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రాన్ని ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై నిర్మించారు. 'కన్నప్ప' చిత్రం 2025 జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. భారీ తారాగణం, పౌరాణిక నేపథ్యం కారణంగా మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే ఈ చిత్రాన్ని మరోసారి థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. జూన్ 27న ప్రత్యేక రీ-రిలీజ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు




వెల్లడించారు. దీంతో ఈసారి 'కన్నప్ప' ప్రేక్షకులను ఎంత మేర ఆకట్టుకుంటుందో, బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావం చూపిస్తుందో చూడాలి.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396